
బాగ్‌అంబర్‌పేటలో జరిగిన గణనాథుడి పూజాకార్యక్రమంలో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తదితరులు


దోమలగూడ తాళ్లబస్తీలో సిందూర్ ఆపరేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడికి పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, బస్తీ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు


అడిక్‌మెట్ మేడిబావి బస్తీలోని గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, హర్షవర్ధన్, బొట్టు శ్రీను, రాజేష్, శంకర్


భరత్‌నగర్‌లో స్వామివివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్


ఆర్టీసీక్రాస్‌రోడ్ లక్ష్మీగణపతి దేవాలయంలో శనివారం స్వామివారికి భస్మార్చన కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు.

జయజయ వినాయక

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ని మండపాల్లో కొలువైన వినాయక విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. శనివారం కూడా గణేశ్ నవరాత్రి వేడుకలు అంబరానంటాయి. వక్రతుండుడికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రత్యేక పూజలు చేశారు. కవాడిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, బర్కత్‌పుర, రాంనగర్, నల్లకుంట, అంబర్‌పేట ప్రాంతాల్లో వినాయక విగ్రహాలకు భక్తులు, మండప నిర్వాహకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

- ముషీరాబాద్/అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి)


గగన్‌మహల్‌లో సలంద్రి దిలీప్‌యాదవ్ ఆధ్వర్యంలోని వినాయకుడి వద్ద జరిగన జాగరణ్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయ


చిక్కడపల్లిలో గణనాథుడి పూజలో పాల్గొన్న బీజేపీ సికింద్రాబాద్ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ తదితరులు


శ్రీగణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అడిక్‌మెట్ కార్పొరేటర్ సునీతాప్రకాష్‌గౌడ్, తరుణ్‌గౌడ్, రాజేశ్వరీగౌడ్ తదితరులు


బాగ్‌అంబర్‌పేటలో గణనాథుడి పూజలో కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి తదితరులు


ముషీరాబాద్‌చౌరస్తా సమీపంలోని గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు

మండపాల వద్ద అన్నదానాలు

ముషీరాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు గణేష్ నిమజ్జనం వరకు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా మండప నిర్వాహకులు వివిధ రకాల కూరలు, ఫ్రైడ్‌రైస్, పులిహోరా, స్వీట్లు తదితర పిండి వంటలతో భోజనాలు వడ్డిస్తున్నారు. దీనితో పేదలు, దినసరి కూలీలు, అడ్డా కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. రోడ్లపైనే గణేష్ ఉత్సవ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ముఖ్యఅతిథులను అన్నదాన కార్యక్రమాలకు పిలవడంతోపాటు పెండ్లి భోజనం వలే వివిధ రకాల వంటలను వండి వడ్డిస్తున్నారు. 300ల నుంచి 500 మందికి భోజనాలు వండిస్తున్నారు. ప్రతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ ఎక్కడచూసినా జనం పెద్దసంఖ్యలో హాజరవుతున్నారు. కొంతమంది దేవుని ప్రసాదం అంటూ స్వీకరిస్తున్నారు. మరికొంత మంది ఆకలితీర్చుకుంటున్నారు.


గాంధీనగర్‌లో వినాయకమండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న భాగ్యనగర్ గణేశ్ ఉత్సవసమితి సెంట్రల్‌కమిటీ సభ్యుడు వినయ్‌కుమార్


రాజ్‌కమల్ టెంట్‌హౌస్ సమీపంలో అన్నదానం


గోల్నాక డివిజన్ గోవింద్‌నగర్‌లో...


ముషీరాబాద్‌లోని భారీ గణనాథునికి పూజలు చేసిన కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం బీ-బ్లాక్ కమిటీ ఉపాధ్యక్షుడు పట్నం నాగభూషణంగౌడ్, శ్రీనివాస్‌యాదవ్


అంబర్‌పేటలో లంబోదరుడి విగ్రహానికి పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ పద్మ


అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహరెడ్డి తదితరులు


అంబర్‌పేటలో వినాయకుడి విగ్రహానికి పూజలు చేసిన కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్


నాగమయ్యకుంటలో గణనాథుడి పూజలో రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి తదితరులు


గణేష్‌నగర్‌లో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజాలు చేసిన ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, నిర్వాహకులు నర్సింగ్ ముదిరాజ్, నేత శ్రీనివాస్ తదితరులు


భోలక్‌పూర్ ఎస్‌బీఐ కాలనీలో గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, శంకర్‌గౌడ్


భోలక్‌పూర్‌లో రంగానగర్ యువ సేవాసంఘం ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు చేసిన బీజేపీ నాయకులు


గాంధీనగర్ డివిజన్‌లో ప్రత్యేకపూజలు చేస్తున్న భాగ్యనగర్ గణేశ్‌ఉత్సవసమితి సెంట్రల్ కమిటీ సభ్యులు


సత్యానగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడికి పూజలు చేసిన ప్రతినిధులు మహేందర్, భిక్షపతి, క్రాంతికుమార్, శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు తదితరులు


బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులోని గణనాథుడి వద్ద అన్నదాన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు


నింబోలిఅడ్డ శ్రీమహంకాళి ఆలయం వద్ద వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఉమాదేవి, బీజేపీ నేతలు


గోవింద్‌నగర్‌లోని గణనాథుడికి పూజలు చేస్తున్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి దంపతులు


గోల్నాక డివిజన్ అన్నపూర్ణనగర్‌లోని గణేష్‌డికి పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్

ఉపాధ్యాయ రత్న పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, టీచర్స్ డేను పురస్కరించుకుని జాతీయ స్థాయి ఉపాధ్యాయ రత్న పురస్కారాలు - 2025 ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఈఎస్ఎస్.నారాయణ మాస్టార్ తెలిపారు. శనివారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. వివరాలకు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, ఇంటి నెంబర్ 1-20-164, గోకుల్‌నగర్, వెంకటాపురం, తిరుమలగిరి, సికింద్రాబాద్- 15, లేదా 96523472707 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

శ్యామ్‌రాజ్ ముదిరాజ్‌కు సత్కారం

నల్లకుంట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఎం.శ్యామ్‌రాజ్ ముదిరాజ్‌ను శనివారం ఆ పార్టీ నగర కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు, బీజేపీ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు కె.ప్రశాంత్‌జోషి, ప్రధానకార్యదర్శి ఎం.బి.కిషోర్‌కుమార్, నాయకులు కె.లక్ష్మణ్, బాబు, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అజయ్‌కుమార్



బర్కత్‌పుర, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శిగా బాగ్‌అంబర్‌పేటకు చెందిన ఏడెల్లి అజయ్‌కుమార్ నియమితులయ్యారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి ఈ నియామకం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త నుంచి అంచలంచెలుగా ఎదిగిన అజయ్‌కుమార్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సంయుక్త కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ జిల్లా పరిధిలోని అంబర్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.

కార్టూనిస్టులకు ఎస్.బి.శంకర్‌కుమార్ మార్గదర్శి


శంకు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సినీనటుడు గుండు సుదర్శన్, ఎస్‌వీకే కార్యదర్శి వినయ్‌కుమార్ తదితరులు

రాంనగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ కార్టూనిస్టు, డాక్యుమెంటరీ ఫిలిం చిత్రాల నిర్మాత ఎస్‌బీ.శంకర్‌కుమార్(శంకు) తెలుగు కార్టూనిస్టులకు మార్గదర్శి, హాస్య ప్రేమికులకు స్ఫూర్తిగా అందరికీ శంకు ఓ తీర్థంలా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చాకలి ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో దశరథి థియేటర్ అండ్ క్రోక్విల్ అకాడమి ఆధ్వర్యంలో శంకు మధుర స్మృతుల పేరుతో సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సినీనటుడు గుండు సుదర్శన్ మాట్లాడుతూ బాల్యంలోనే చిత్రలేఖనంపై ఆసక్తి కనబర్చి వాడ్డపాపయ్య, బాపు కార్టూనిస్టు ద్వారా ప్రేరణ పొంది ఆయన కార్టూనిస్టుగా మారారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి శోభాశంకర్, కుమారుడు చైతన్య పలువురు కార్టూనిస్టులు జాకీర్ హుస్సేన్, జ్యోతిర్మయి, బీడీఎల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి


ఎమ్మెల్సీ విజయశాంతికి వినతిపత్రం ఇస్తున్న నేతలు

నల్లకుంట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి చొరవ తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతిని కోరారు. ఈ మేరకు శనివారం నగరంలోని ఆమె నివాసంలో ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు బోయపల్లి రంగారెడ్డి, గంటి చంద్రుడు, కె.వెంకటనారాయణ, సామాజిక కార్యకర్త డాక్టర్ నీలా శ్రీధర్ హైదర్‌గూడలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక బోర్డు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అమరవీరుల కుటుంబాలకు ప్రతి నెలా రూ.25 వేల పింఛన్ కల్పించాలని, ఉద్యమకారులకు ప్రత్యేక ఆహార భద్రత కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య బీమా, రోడ్డు రవాణాకు ఉచితసదుపాయం కల్పించాలన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తగు న్యాయం చేసేలా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఉచితంగా న్యాయ సలహాలు

రాంనగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ లా కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత న్యాయ సలహా కేంద్రాలను పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ లా కాలేజీ న్యాయవాదులు పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నగరంలోని బాగ్‌లింగంపల్లి, ఇందిరానగర్, బాలాపూర్, కుర్మల్‌గూడ, షరీఫ్‌నగర్, మల్లాపూర్ ప్రాంతాలలో ఉచిత న్యాయ సలహా కేంద్రాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ తగదాలకు సంబంధించిన కేసులు, వాటి పరిష్కారానికి సంబంధించి పలు న్యాయసలహాలను బాధితులకు న్యాయవాదులు డాక్టర్ పద్మజ, డాక్టర్ శ్రీదేవి, సంతోష్‌కుమార్, అంజలీనా, సుగంధిత అందజేశారు.

విద్యార్థుల యూత్ పార్లమెంట్, పంచాయతీ సభ

రాంనగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): డీడీ కాలనీలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, పార్లమెంట్ సమావేశాలు, గ్రామ పంచాయతీసభ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష నేత పాత్రలు వేసి వివిధ అంశాలపై మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆ పాఠశాల రీజినల్ డైరెక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, రూపారెడ్డి, ఆపరేషన్ హెడ్ కౌశిక్‌రెడ్డి, అకాడమిక్ హెడ్ సునీత, ప్రిన్సిపాల్ సులక్షణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విశ్వేశ్వర్‌రావు



రాయారావు విశ్వేశ్వర్‌రావుకు రికార్డులు అందజేస్తున్న నరేందర్‌గౌడ్, డా.శంకర్‌నారాయణ, వేణుగోపాలరావు

చిక్కడపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పాటల రచయిత, స్వరకర్త, గాయకుడు రాయారావు విశ్వేశ్వర్‌రావు 2019నుంచి 2025 వరకు ప్రతి ఏడాది అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహం గురించి పాటలు రాసి స్వరరచన తనే చేయడం ద్వారా ప్రతిభ ప్రదర్శించారని ఇంటర్‌నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సంస్థ వారు గుర్తించారు. ఈ మేరకు సంస్థ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ధ్రువీకరణ పత్రం అందించారు. స్నేహితుల దినోత్సవం రోజున ప్రతి ఏటా స్వీయరచనతో పాటు స్వరకల్పన చేసి ప్రతి పాట వీడియోను రాయా రవ్ విషయ్ యూ ట్యూబ్ ఛానల్‌లో రిలీజ్ చేసిన ఏకైక వ్యక్తిగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ డా.శంకర్‌నారాయణ, ఆర్.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులపై వ్యాసరచన పోటీలు

నల్లకుంట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):వాతావరణంలో వచ్చే మార్పులు పొంచి ఉన్న ప్రమాదాల నేపథ్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఏకైక లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఉచితంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ కూకట్‌పల్లి శాఖ అధ్యక్షుడు మహాశృంగ దాసు వెల్లడించారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి రూ.2 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.1 లక్ష, తృతీయ బహుమతి రూ.50 వేలతోపాటు కన్సోలేషన్ బహుమతులు ఇస్తామన్నారు. సెప్టెంబర్ 1నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయని, వివరాలకు 9652675974 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ కూకట్‌పల్లి శాఖ కో-ఆర్డినేటర్లు శ్రీవాణి, పూనమ్, అచ్యుత దాసు తదితరులు పాల్గొన్నారు.

'మాలలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'

నల్లకుంట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మాలలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించాలని లేదా ఈడబ్ల్యూఎస్‌లో చేర్చాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలలను అణచివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ రాజకీయంగా లబ్ధి పొందేందుకు మాలలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. షమీమ్ అక్తర్ కమిటీ ఇచ్చిన ఆధారంగా ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా లేదని దీంతో మాలలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎల్.గిరిజాశంకర్, కార్యదర్శి సురేష్‌బాబు, కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జీ ఎస్.ఆర్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కవాడిగూడ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద చదువుతున్న 25వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాలుగు సంవత్సరాలుగా చెల్లించాల్సిన రూ.210 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ షెడ్యూల్డుకులాల హక్కుల పరిరక్షణ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో ఒత్తిడితేవాలని శనివారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు లోయర్ ట్యాంక్‌బండ్‌లోని షెడ్యూల్డు కులాల హక్కుల పరిరరక్షణ సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్‌బాబు మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు పాకాల అశోక్, కుమార్, విజయకుమారి, లింగం తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం తూనికలు కొలతల శాఖ దాడులు


చార్జ్ తీసుకుంటున్న ఉమారాణి

చిక్కడపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో నిరంతరం దాడులు కొనసాగుతున్నాయని తూనికలు, కొలతల శాఖ హెడ్‌క్వార్టర్స్ అడ్మిన్ అసిస్టెంట్ కంట్రోలర్(ఏసీ) ఎస్. ఉమారాణి తెలిపారు. ఏసీ పదవిలో నియమితురాలై చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆమె మాట్లాడారు. పలు సంస్థలు, వ్యాపారాలు, వాణిజ్య సంస్థలపై నిరంతరం నిఘా ఉంటుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్లకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయని, మూడు నెలలపాటు ఇవి కొనసాగుతాయని తెలిపారు. అనంతరం దేశవ్యాప్తంగా ఉన్న ఇన్‌స్పెక్టర్లు రాంచిలో జరిగే మూడునెలల శిక్షణలో తెలంగాణకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, అధికారులు శిక్షణ పొందుతారని ఉమారాణి వివరించారు.

బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 35 దుర్వినియోగం

రాంనగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): భారతీయ శిక్షాస్మృతి(బీఎన్ఎస్ఎస్) యాక్ట్ 35 పోలీసులు దుర్వినియోగం చేస్తున్నారని, దీనిని వెంటనే రద్దుచేయాలని ఆలిండియా అడ్వకేట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లపల్లి కిష్టయ్య డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆలిండియా అడ్వకేట్ ఫోరం ఆధ్వర్యంలో బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 35 అంశంపై చర్చాగోష్టి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 35 ద్వారా పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ యాక్ట్ ద్వారా పోలీసులు నోటీసులు ఇచ్చి నిందితులను స్టేషన్ బెయిల్‌పై వదులుతున్నారని అన్నారు. దీంతో నిందితులు జైలుకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని, తద్వారా వారిలో భయం లేకుండా పోయి నేరాలు చేసి, తప్పించుకుంటున్నారని అన్నారు. ఈ యాక్ట్ వల్ల న్యాయవాదులకు కూడా ఉపాధి పోయిందని పేర్కొన్నారు. ప్రజాసంఘం అధ్యక్షుడు వెంకటచారి, ఏఐఎఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు చింత శ్యామ్‌యూల్, నాయకులు పూస సాయిబాబా, గాదె సురేష్, కొమ్మ రాజు, సీ.హెచ్.సంజులు మాట్లాడుతూ బీఎన్ఎస్ఎస్ యాక్ట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.